

ఈనాడు
తూర్పుగోదావరి



# విద్యార్థుల ప్రతిభ

**దేవీచౌక్, న్యూస్‌టుడే :** సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో జూన్ 22 నుంచి జులై ఒకటి వరకు 18 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో మేజర్ మహ్మద్ ఆసిఫ్ సారథ్యంలో జరిగిన ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన 42 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. డ్రిల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, సోలో సింగింగ్ అంశాల్లో ప్రథమ, ఖో..ఖో క్రీడలో ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, సహాయ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, లెఫ్టినెంట్ ఈసూబ్ బాషా షేక్, ఇతర అధ్యాపకులు మంగళవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

సాక్షి
తూర్పుగోదావరి

బుధవారం । 2 । జూలై । 2025

# ఎన్‌సీసీ శిక్షణ శిబిరంలో విద్యార్థుల ప్రతిభ



వార్షిక శిబిరంలో ప్రతిభ చూపిన ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు

కంబాలచెరువు: ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే అన్నారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ అధికారి, లెఫ్టినెంట్ డాక్టర్ షేక్ ఈసుబ్ బాషా మాట్లాడుతూ సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో జూన్ 22 నుంచి జూలై ఒకటో తేదీ వరకూ 18వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో మేజర్ మహమ్మద్ కె.ఆసిఫ్ సారథ్యంలో ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం జరిగిందన్నారు. దీనికి జిల్లాలోని వివిధ కళాశాలలు, స్కూళ్లకు చెందిన 550 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరయ్యారన్నారు. వారిలో ఆర్ట్స్ కళాశాలకు చెందిన 42 మంది ఉన్నారన్నారు. ఆ శిబిరంలో డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, యోగా, వ్యాయామం, పరిసరాల పరిశుభ్రత, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, ఆర్మీ చరిత్ర వంటి అనేక అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు డ్రిల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, సోలో సింగింగ్ వంటి అంశాలలో ప్రథమ, కోకోలో ద్వితీయ స్థానాల్లో నిలిచి, ఫైరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. కళాశాలకు చెందిన మిద్ది ప్రవీణ్ కుమార్ దొర క్యాంప్ సీనియర్ కేడెట్‌గా, లెఫ్టినెంట్ బాషా క్యాంప్ అడ్జురెంట్‌గా సమర్థంగా విధులు నిర్వహించి క్యాంప్ కమాండెంట్ మేజర్ ఆసిఫ్ నుంచి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు పొందారన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే, డాక్టర్ శ్రీరామ్మూర్తి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్ అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
బుధవారం 2 జూలై 2025 | 5

# ఎన్‌సీసీ క్యాంపులో ఆర్ట్స్ విద్యార్థుల ప్రతిభ



రాజమహేంద్రవరం అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ యూనివర్శిటీలో జూన్ 22 నుంచి జూలై 1వ తేదీ వరకూ జరిగిన ఎన్‌సీసీ వార్షిక ట్రైనింగ్ క్యాంపులో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల నుంచి మొత్తం 42 మంది ఎన్‌సీసీ కేడెట్లు ఈ క్యాంపులో పాల్గొన్నారని తెలిపారు. డ్రిల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, సోలో సింగింగ్ వంటి అంశాల్లో ప్రథమస్థానంలో నిలవగా, ఖోఖో గేమ్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించారని తెలిపారు. ఫైరింగ్‌లో మంచి ప్రతిభ చూపించారని తెలిపారు. కళాశాలకు చెందిన మిద్ది ప్రవీణ్‌కుమార్ దొర క్యాంపు సీనియర్ కేడెట్‌గా, ఎన్‌సీసీ అధికారి ఈసుబ్ బాషా మేజర్ ఆఫీసర్‌గా ప్రశంసాపత్రాలు పొందారని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రామచంద్రరావు, ఇతర అధ్యాపకులు అభినందించారు.



# ఎన్‌సిసిలో ఆర్ట్స్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్‌సిసి వార్షిక ట్రైనింగ్ క్యాంపులో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపించారని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ షేక్ ఈసుబ్ బాషా మాట్లాడారు. సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో జూన్ 22 నుంచి జూలై 1 వరకు 18వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో మేజర్ మహ్మద్ కె.ఆసిఫ్ సారథ్యంలో ఎన్‌సిసి వార్షిక ట్రైనింగ్ క్యాంప్ జరిగిందన్నారు. ఈ క్యాంపులో తూర్పుగోదావరి జిల్లాల్లో వివిధ విద్యాసంస్థలకు చెందిన 550 మంది ఎన్‌సిసి కేడెట్లు హాజరయ్యారన్నారు. ఆర్ట్స్ కళాశాల నుంచి 42 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ క్యాంపులో డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, యోగా, వ్యాయామం పరిసరాల పరిశుభ్రత, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, ఆర్మీ చరిత్ర వంటి అనేక అంశాలపై శిక్షణ ఇచ్చారన్నారు. ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి కేడెట్లు డ్రిల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, సోలో సింగింగ్ వంటి అంశాల్లో ప్రథమ స్థానాన్ని కోకోలో ద్వితీయ స్థానాన్ని సాధించారన్నారు. ఫైరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. కళాశాలకు చెందిన మిద్ది ప్రవీణ్‌కుమార్‌దొర క్యాంప్ సీనియర్ కెడేట్‌గా, లెఫ్టినెంట్ బాషా క్యాంప్ అడ్జురెంట్‌గా సమర్థంగా విధులు నిర్వహించి క్యాంప్ కమాండెంట్ మేజర్ ఆసిఫ్ నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపికలు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, డాక్టర్ శ్రీరామ్ మూర్తి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ జి.చంద్రశేఖర్ తదితరులు ప్రశంసించారు.